స్వచ్ఛతపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

- మున్సిపల్ కమిషనర్ యాకూబ్ పాష

నేరేడుచర్ల : పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారి నాగిని

సూర్యాపేట పోలీస్‌స్టేషన్‌ను శుభ్రం చేస్తున్న విద్యార్థులు

హుజూర్‌నగర్, సెప్టెంబర్ 21 : స్వచ్ఛతపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని పట్టణ మున్సిపల్ కమిషనర్ యాకూబ్ పాష అన్నారు. స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా శనివారం జడ్పీ హెచ్ఎస్ బాయ్స్‌లో విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రత, పారిశుధ్యంపై అవగాహన కల్పించి ప్రతీజ్ఞ చేయించారు. కార్యక్రమంలో హెచ్ఎం జయవాణి దేవి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్, రాజశేఖర్ పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు

నేరేడుచర్ల : స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీలోని పారిశుధ్య కార్మికులకు స్థానిక మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్ సమక్షంలో వైద్యాధికారి పున్నం నాగిని వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ అలక సరిత, కమిషనర్ అశోక్‌రెడ్డి, కౌన్సిలర్లు లలిత, మున్సిపల్ అధికారులు, పీహెచ్‌సీ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, ఆర్పీలు ఉన్నారు.

పోలీస్‌స్టేషన్ శుభ్రం చేసిన విద్యార్థులు

బొడ్రాయిబజార్ : స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా స్థానిక పోలీస్‌స్టేషన్‌ను శనివారం ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ -1, 2 విద్యార్థులు మున్సిపాలిటీ సహకారంతో శుభ్రం చేశారు. కార్యక్రమంలో సీఐ రాజశేఖర్, ఎస్ఐ కుశలవ, ఎన్విరాన్‌మెంట్ ఇంజినీర్ శివప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సురేశ్, సతీశ్, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్లు భావన జ్యోతి, శిరీష, విద్యార్థులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి : ఎంపీఓ

హుజూర్‌నగర్ : చిన్నారులకు వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ పుష్పలత

నేరేడుచర్ల, సెప్టెంబర్ 21 : ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే సీజనల్ వ్యాధులను అరికట్టవచ్చని ఎంపీఓ జి.హరిసింగ్ అన్నారు. మండలంలోని పులగంబండ తండా అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం నిర్వహించిన పోషణ మాసోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామంలోని పిచ్చి మొక్కలను తొలగించారు. కార్యక్రమంలో కార్యదర్శి అరుణ శ్రీ, హెచ్ఎం శ్రీధర్, ఏఎన్ఎం జానమ్మ, అంగన్‌వాడీ టీచర్ సైదమ్మ తదితరులున్నారు.

పాలకవీడు : మండలంలోని బొత్తలపాలెం గ్రామంలో గల అంగన్‌వాడీ -1, 2లో పోషణ్ మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం నాగేంద్ర, పంచాయతీ కార్యదర్శి ఉప్పెల్లిబాబు, అంగన్‌వాడీ టీచర్లు ప్రేమలత, జానకమ్మ పాల్గొన్నారు.

అంగన్ వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి : పుష్పలత

హుజూర్‌నగర్ : అంగన్ వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మండల వైద్యాధికారి పుష్పలత అన్నారు. పట్టణంలోని 1, 2, 3, 5, 6, 9, 10, 11 అంగన్ వాడీ కేంద్రాల్లో శనివారం చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో పీహెచ్ఎన్ నూర్జుహాన్ బేగం, హెల్త్ అసిస్టెంట్లు రామకృష్ణ, సావిత్రి అంగన్ వాడీ టీచర్లు పాల్గొన్నారు.

కౌలు రైతులను మోసం చేసిన ప్రభుత్వం : సీతయ్య

తుంగతుర్తి, సెప్టెంబర్ 21 : ఎన్నికల ముందు కౌలు రైతులకు కూడా రైతు భరోసా ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చి వారిని మోసం చేసిందని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ఇటీవల కౌలు రైతులు, భూమి యాజమాని ఇద్దరిలో ఒక్కరికి మాత్రమే రైతు భరోసా వర్తింపజేస్తామని ప్రకటించడం విచారకరమన్నారు. కాంగ్రెస్ మాయమాటలకు నమ్మి ప్రజలు ఓటు వేస్తే అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలనెత్తిన భస్మాసురా హస్తం మోపిందని విమర్శించారు.

గుణాత్మక విద్యనందించాలి : శివయ్య

చిల్పకుంట్ల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల పఠనా సామర్థ్యాన్ని పరిక్షిస్తున్న మండల నోడల్ అధికారి శివయ్య

నూతనకల్, సెప్టెంబర్ 21 : విద్యార్థులకు గుణాత్మక విద్యనందించాలని మండల నోడల్ అధికారి డి.శివయ్య అన్నారు. మండల పరిధిలోని చిల్పకుంట్ల ఎంపీపీఎస్‌ను శనివారం ఆయన సందర్శించి విద్యార్థుల పఠనా సామార్థ్యాన్ని పరిశీలించారు. నవంబర్‌లో జరిగే జాతీయ సాధన సర్వేలో విద్యార్థులు ప్రతిభ కనబర్చేలా సన్నద్ధం చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సోమయ్య, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, వెంకన్న, సీఆర్పీ కనకం రవీందర్, విద్యార్థులు ఉన్నారు.

రమేశ్ మృతి సీపీఐకి తీరని లోటు

కోదాడ రూరల్, సెప్టెంబర్ 21 : పట్టణ పరిధిలోని తమ్మర గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకుడు తమ్మినేని రమేశ్ మృతి పార్టీకి తీరని లోటు అని ఆ పార్టీ నాయకుడు బత్తినేని హనుమంతరావు అన్నారు. శనివారం రమేశ్ మృత దేహానికి నివాళులర్పించి మాట్లాడారు. ప్రసాద్, వెంకటయ్య, ప్రసాద్, పుల్లయ్య, కోటినారాయణ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

KIDNY STONES
★మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్‌లేని హోమియో పరిష్కారం, 47 సం. అనుభవంతో 100% గ్యారంటీ, జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidney Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నం. 1058, తార్నాక, సికింద్రాబాద్. ఫోన్: 9866007924, 9550336677, 040-27000580
NT- 332617

WANTED
★త్రివేణి హోంలేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331774-All

BUSINESS OFFER
★మీరు ఒక దుకాణదారా? మీకు ప్రతినెలా ఆదాయం కావాలా? మీ దుకాణానికి ప్రచార ప్రకటనలు జోడించి ప్రతినెలా 7,000/- ఇస్తాము. Ph: 9948000371, 9948000373.
NT-338751-All

CHANGE OF NAME
I, KAKURALA VENKAT REDDY S/o. KAKURALA MUTHA REDDY Mother: KAKURALA LAXMAMMA, Spouse: KAKURALA DEEPTHI (Old Names) R/o. H.No.4-83, Vill: Kothagudem, Cheruvupally Post, Madugulapally Mandal, Nalgonda District, Telangana State. 508001 I have changed my Surnames as KAKULARAPU VENKAT REDDY, S/o. KAKULARAPU MUTHA REDDY, MOTHER: KAKULARAPU LAXMAMMA, SPOUSE: KAKULARAPU DEEPTHI (New Names)

HOUSE FOR SALE
★4BHK Duplex Villa 2200 Sft. in 300 Yds. in Doctors Cly., Behind White House, S/F, Just 10 Min. Walk to Metro, Malls. Rs. 3.50 Cr. 7671062499.
NT-326244

PLOT FOR SALE
★అబ్దుల్లాపూర్‌మెట్, లస్కర్‌గూడ, ఫిలింసిటీకి ప్రక్కన 100, 200 గజాల ప్లాట్ అమ్మబడును (నో బ్రోకర్స్). ఆసక్తిగలవారు సం॥ 9390189907.
NT-332596

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount 5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | రామన్నపేట : 9182777638

అభ్యంతరాలపై సమగ్ర విచారణ జరుపాలి : ఆర్డీఓ

గరిడేపల్లిలో మాట్లాడుతున్న ఆర్డీఓ శ్రీనివాసులు

నేరేడుచర్ల, సెప్టెంబర్ 21 : ముసాయిదా ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు, ఫిర్యాదులు వస్తే సమగ్ర విచారణ జరుపాలని హుజూర్‌నగర్ ఆర్డీఓ శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. నేరేడుచర్ల మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఓటర్ జాబితా ఫిర్యాదులపై నిర్వహించిన విచారణ, అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యదర్శులు క్షేత్రస్థాయిలో పరిశీలించి విచారణ జరుపాలన్నారు. ఈనెల 26 వరకు విచారణ పూర్తి చేసి తుది జాబితా సిద్ధం చేయాలని పేర్కొన్నారు. సమావేశంలో తాసీల్దార్ సురగి సైదులు, ఎంపీడీఓ సోమ సుందర్‌రెడ్డి, ఎంపీఓ హరిసింగ్ ఉన్నారు.

ఓటర్ జాబితాపై 226 దరఖాస్తులు

గరిడేపల్లి : మండలంలోని 32 గ్రామ పంచాయతీల నుంచి 226 అభ్యంతరాల దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీఓ సరోజ శనివారం తెలిపారు. పొనుగోడు గ్రామం నుంచి అత్యధికంగా 63 దరఖాస్తులు వచ్చాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సరోజ, తాసీల్దార్ బండ కవిత, ఎంపీఓ మౌలానా, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఆర్డీఓ ఉన్నారు. సమావేశం నిర్వహించి అభ్యంతరాలు, తప్పులపై సిబ్బందికి సలహాలు, సూచనలు ఇచ్చారు.

ఓటర్ జాబితాలో తప్పులు సరిచేయాలని వినతి

చింతలపాలెం : తాసీల్దార్ సురేందర్‌రెడ్డికి వినతిపత్రం అందిస్తున్న దొండపహాడ్ బీఆర్ఎస్ నాయకులు

చింతలపాలెం : ఓటర్ జాబితాలో తప్పులను సరిచేయాలని దొండపహాడ్ గ్రామ బీఆర్ఎస్ నాయకులు శనివారం తాసీల్దార్ సురేందర్‌రెడ్డికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాబితా 40 శాతానికి పైగా తప్పుల తడకగా ఉందన్నారు. పదేండ్ల క్రితం చనిపోయిన వారికి కూడా ఓటు హక్కు వచ్చిందంటే ప్రభుత్వం, అధికారులు ఏ విధంగా పని చేస్తున్నారో అర్థం చేసుకోవచ్చని ఆరోపించారు. అధికారులు స్పందించి, ఓటర్ జాబితాను సరి చేయాలని కోరారు. వారిలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్ రావు, మాజీ ఎంపీటీసీ సత్యం, నాయకులు శేషు, రమేశ్

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ నరేశ్

మాట్లాడుతున్న ఎస్ఐ నరేశ్

గరిడేపల్లి, సెప్టెంబర్ 21 : విద్యార్థులు డ్రగ్స్, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ చలికంటి నరేశ్ అన్నారు. మండలంలోని కీతవారి గూడెం జడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు శనివారం మత్తు పదార్థాలపై అవగాహన కల్పించారు. సమావేశంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పత్తి పంట పరిశీలన

మాలిపురంలో పత్తి చేను పరిశీలిస్తున్న కేవీకే శాస్త్రవేత్త నరేశ్

తిరుమలగిరి, సెప్టెంబర్ 21 : మున్సిపాలిటీ పరిధిలోని మాలిపురం గ్రామానికి చెందిన రైతు దూల సోమయ్య ఇటీవల జనగాం జిల్లా కేంద్రం నుంచి పత్తి మందు తెచ్చి పంటకు పిచికారీ చేశాడు. మొక్కలు చనిపోతుండటంతో వ్యవసాయ అధికారులకు ఫిర్యాదు చేశాడు. కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లి శాస్త్రవేత్తలు డాక్టర్ నరేశ్ ,కిరణ్, ఆదర్శ్ కలిసి శనివారం పత్తి చేనును పరిశీలించారు. రిపోర్టును ఉన్నతాధికారులకు అందిస్తామని తెలిపారు. వారి వెంట తుంగతుర్తి ఏడీఏ బాలు, ఏఓ నాగేశ్వర్‌రావు ఉన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

కేజీబీవీలో విద్యార్థినులకు భోజనం వడ్డిస్తున్న ఎంపీడీఓ, తాసీల్దార్

మద్దిరాల, సెప్టెంబర్ 21: విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని ఎంపీడీఓ సత్యనారాయణరెడ్డి, తాసీల్దార్ అమీన్‌సింగ్ అన్నారు. మండలంలోని కేజీబీవీలో శనివారం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. భోజనం విషయంలో ఎలాంటి సమస్యలున్నా అధికారుల దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు.

సబ్సిడీ గ్యాస్ ప్రోసిడింగ్ పత్రాలు అందజేత

తిరుమలగిరి, సెప్టెంబర్ 21 : మున్సిపాలిటీలోని 8వ వార్డులో మహిళలకు శనివారం మహాలక్ష్మి పథకంలో భాగంగా లబ్ధిదారులకు సబ్సిడీ గ్యాస్ ప్రోసిడింగ్ పత్రాలను మున్సిపల్ చైర్ పర్సన్ అనసూయ అందించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ బుచ్చిబాబు మున్సిపల్ కార్యాలయంలో చిరు వ్యాపారులకు రుణాల మంజూరుపై సమావేశం నిర్వహించారు. బ్యాంకు అధికారులతో చర్చించి త్వరలో చిరు వ్యాపారులకు రుణాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు.

ఎర్రవరం పీఏసీఎస్‌లో అత్యవసర సమావేశం

కోదాడ రూరల్, సెప్టెంబర్ 21 : మండల పరిధిలోని ఎర్రవరం పీఏసీఎస్ కార్యవర్గ సభ్యులు శనివారం అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సభ్యులు మొత్తం 13మంది కాగా 8మంది హాజరయ్యారు. సొసైటీ సీఈఓ హుస్సేన్, కంప్యూటర్ ఆపరేటర్ వెంకటేశ్వర్లును సభ్యుల తీర్మానం లేకుండా చైర్మన్ ఏకపక్షంగా విధుల నుంచి తొలగించడం చెల్లదని సభ్యులు అన్నారు. ఇరువురు తిరిగి విధులకు హాజరు కావొచ్చని తీర్మానం చేశారు. చైర్మన్ అవినీతిని ప్రశ్నించినందుకే తమపై కక్ష పెంచుకున్నారని సీఈఓ, ఆపరేటర్ తెలిపారు.

ఫర్నిచర్ ధ్వంసం

పీఏసీఎస్ సీఈఓ, కంప్యూటర్ ఆపరేటర్ల నిర్లక్ష్యంతో తమకు రుణమాఫీ కాలేదనే ఆగ్రహంతో బాధిత రైతులు కార్యాలయంలోని ఫర్నిచర్‌ను ధ్వంసం చేశారు. ఈ అత్యవసర సమావేశం చెల్లదని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

భారీ వర్షం

నేరేడుచర్ల : శిశు మందిర్ స్కూల్ వద్ద ప్రవహిస్తున్న వరద

నేరేడుచర్ల, సెప్టెంబర్ 21 : బంగాళాకాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా మండలంలో శనివారం భారీ వర్షం కురిసింది. దీంతో పలు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. రెండ్రోజులుగా ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అయిన జనాలకు ఒక్కసారిగా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం రావడంతో ఉపశమనం పొందారు. పట్టణంలోని శిశు మందిర్ స్కూల్ సమీపంలోని కల్వర్టు వద్దకు వరద చేరడంతో చెత్త అడ్డుపడి నీరు మొత్తం రోడ్డుపైకి చేరింది. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. వర్షం పడిన ప్రతీసారి ఇదే తంతు అని, అధికారులు పట్టించుకొని సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

పిడుగు పాటుకు గేదెలు మృతి

చిలుకూరు : మండల కేంద్రంలో పిడుగు పాటుకు శనివారం రెండు పాడి గేదెలు మృతి చెందాయి. పాడి గేదెల విలువ రూ.1.60లక్షలు ఉంటుందని రైతు కొండ ఎల్లయ్య తెలిపారు.

పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపాలి : హెచ్ఎం అశోక్

అర్వపల్లిలో మాట్లాడుతున్న హెచ్ఎం అశోక్

అర్వపల్లి, సెప్టెంబర్ 21 : విద్యార్థులు క్రమశిక్షణతో పాఠశాలకు హాజరై విద్యనభ్యసించే విధంగా తల్లిదండ్రులు చర్యలు తీసుకోవాలని హెచ్ఎం అశోక్ అనారు. మండల పరిధిలోని కొండూరు ఎంపీపీఎస్‌లో శనివారం విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాంసింగ్, జయసుధ, రమణమ్మ పాల్గొన్నారు.

విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించాలి : హెచ్ఎం వెంటకనర్సమ్మ

తుంగతుర్తి : విద్యార్థుల చదువు పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని హెచ్ఎం చిత్తలూరి వెంకట నర్సమ్మ అన్నారు. మండల పరిధిలోని వెంపటి ఎంపీపీఎస్‌లో శనివారం తల్లిదండ్రులకు నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయులు పాలకుర్తి ఎల్లయ్య, మల్లెపాక రవికుమార్, ఆంజనేయులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి రన్నింగ్ పోటీల్లో మోతె వాసికి గోల్డ్‌మెడల్

గోల్డ్‌మెడల్‌తో వరుణ్

మోతె, సెప్టెంబర్ 21 : హైదరాబాద్‌లోని ఓయూ క్యాంపస్‌లో ఈ నెల 19న నిర్వహించిన తెలంగాణ అథ్లెటిక్స్ అండర్ -16 విభాగంలో 60 మీటర్ల పరుగు పందెంలో మోతె మండల కేంద్రానికి చెందిన విద్యార్థి అప్పల వరుణ్ గోల్డ్ మెడల్ సాధించినట్లు శనివారం తెలిపాడు. దీంతో పాటు నేషనల్ సౌత్ జోన్‌కు ఎంపికైనట్లు పేర్కొన్నాడు. వరుణ్ కోదాడలోని ఎస్ఆర్ఎమ్ స్కూల్‌లో పదో తరగతి చదువుతున్నాడు. తల్లిదండ్రులు, గ్రామస్తులు, ఉపాధ్యాయులు వరణను అభినందించారు.

ఆరోగ్యమిత్రల సమ్మె సక్సెస్

- దిగొచ్చిన సర్కారు.. సమ్మె విరమించిన ఉద్యోగులు

నీలగిరి, సెప్టెంబర్ 21: పలు డిమాండ్ల సాధనకు నాలుగు రోజులుగా ఆరోగ్యమిత్రలు చేస్తున్న సమ్మెకు దిగొచ్చిన రాష్ట్ర ప్రభుత్వం వారితో చర్చలు జరిపి వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చింది. దాంతో శనివారం ఆరోగ్య మిత్రలు తమ సమ్మెను విరమించి విధుల్లో చేరారు. క్లాక్‌టవర్ సెంటర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు గోలి నాగరాజు మాట్లాడుతూ ప్రవేటు, ప్రభుత్వ ఆస్పత్రులల్లో పని చేస్తున్న ఆరోగ్య మిత్రలకు డాటా ఎంట్రీ ఆపరేటర్ క్యాడర్ కల్పించి జీఓ నంబర్ 60 ప్రకార వేతనాన్ని రూ.15,600 నుంచి 19,500కు పెంచినట్లు తెలిపారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి బురుగు సైదులు, ఆరోగ్యమిత్రలు చెరుకు మల్లయ్య, లింగస్వామి, గోవిందర్‌రెడ్డి, నరేశ్, ఆవుల వేణు, రామలింగయ్య, భరత్‌రెడ్డి, నాగరాజు, భోజ్యానాయక్, రాధ, ఇందిర పాల్గొన్నారు.

కార్మికుల వెల్ఫేర్ బోర్డు స్కీమ్‌లను ప్రైవేటు కంపెనీలకు ఇవ్వద్దు

- బీఆర్ఎస్‌కేవీ మండలాధ్యక్షుడు మామిడి రమేశ్

శాలిగౌరారం, సెప్టెంబర్ 21 : భవన నిర్మాణ కార్మిక వెల్ఫేర్ బోర్డు ద్వారా అమలు చేసే స్కీంలను రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ సంస్థలకు అప్పగించేందుకు చేస్తున్న ప్రయత్నాలను వెంటనే విరమించుకోవాలని బీఆర్ఎస్‌కేవీ మండలాధ్యక్షుడు మామిడి రమేశ్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. కార్మికులకు న్యాయం చేసేలా జరుగుతున్న ప్రయత్నాలకు వ్యతిరేకంగా కార్మిక సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 23న లేబర్ కమిషనర్ కార్యాలయ ముట్టడి కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి: సీఐ నవీన్

చింతపల్లి, సెప్టెంబర్ 21 : యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని నాంపల్లి సీఐ నవీన్ సూచించారు. శనివారం చింతపల్లి మండలంలోని గొడుకొండ్ల గ్రామ పంచాయతీలోని వెంకటేశ్వరనగర్ ప్రాథమిక పాఠశాలలో పీఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పర్చుకొని అందుకు అనుగుణంగా కష్టపడి చదువాలని సూచించారు. కార్యక్రమంలో పీఆర్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు చెల్లం పాండురంగారావు, పంచాయతీ కార్యదర్శి జర్పుల పద్మ, హెచ్ఎం కృష్ణవేణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్లో సివిక్స్ ఉపాధ్యాయుడి కోసం దరఖాస్తులు

త్రిపురారం, సెప్టెంబర్ 21: మండలంలోని మోడల్ స్కూల్, కళాశాలలో సివిక్స్ బోధించడానికి అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. ఎంఏ బీఈడీ పూర్తి చేసిన వారు ఈనెల 24 తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని, వారికి 25న డెమో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

ముగిసిన మండల స్థాయి క్రీడా పోటీలు

కోదాడ రూరల్ : వాలీబాల్ పోటీలో తలపడుతున్న క్రీడాకారులు

కోదాడ రూరల్, సెప్టెంబర్ 21 : పట్టణ జడ్పీహెచ్ఎస్ మైదానంలో మూడ్రోజులుగా నిర్వహిస్తున్న ఎస్‌జీఎఫ్ క్రీడలు శనివారం ముగిశాయి. ఎంఈఓ సలీం షరీఫ్, క్రీడా కన్వీనర్ జి.ఏడుకొండలు మాట్లాడుతూ ఉత్తమ క్రీడాకారులను మండల జట్టుకు ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు. వీరు త్వరలో నిర్వహించనున్న నియోజవర్గ స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

విద్యార్థులు ఆటల్లో రాణించాలి

మద్దిరాల : విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లో రాణించాలని ఎంపీడీఓ సత్యానారాయణరెడ్డి, తాసీల్దార్ అమీన్‌సింగ్, ఎస్ఐ వీరన్న అన్నారు. మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌లో శనివారం మండల స్థాయి స్కూల్ గేమ్స్ ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో హెచ్ఎం వెంకటనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చిలుకూరు : చిలుకూరు జడ్పీహెచ్ఎస్‌లో రెండ్రోజులుగా సాగుతున్న స్కూల్ గేమ్స్ శనివారం కూడా ముమ్మరంగా సాగాయి. అండర్- 14, 17 విభాగాల్లో బాల బాలికలకు ఖోఖో, వాలీబాల్ పోటీలు నిర్వహించారు. హెచ్ఎం కరుణాకర్‌రెడ్డి, క్రీడల ఇన్‌చార్జి పీడీ సీతారాంరెడ్డి పాల్గొన్నారు.

జర్నలిస్టు కుటుంబానికి ఆర్థిక సాయం

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందిస్తున్న నమస్తే తెలంగాణ జిల్లా స్టాఫర్ శ్రీనివాస్‌గుప్తా, విలేకరులు

నూతనకల్, సెప్టెంబర్ 21 : నమస్తే తెలంగాణ దినపత్రిక ఆత్మకూర్.ఎస్ మండల విలేకరి బోయిళ్ల చంద్రశేఖర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా సంస్థ తరపున రూ.1,25,000 రూపాయల ఆర్థిక సాయాన్ని శనివారం జిల్లా స్టాఫర్ గుండా శ్రీనివాస్ గుప్తా ఆయన కుటుంబ సభ్యులకు అందించారు. సంస్థ రూ.50వేలు మంజూరు చేయగా, ఉమ్మడి నల్లగొండ జిల్లా ఉద్యోగులు, విలేకరులందరూ కలిసి రూ.75వేలు జమ చేసి మొత్తం రూ.1.25 లక్షలను అందజేశారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు నిర్మల, శ్యామ్ సుందర్, జిల్లా ఫొటో గ్రాఫర్ పి.సైదిరెడ్డి, విలేకరులు నాగార్జునాచారి, సతీశ్ ఉన్నారు.

సీఎం సహాయనిధితో పేదలకు మేలు

- ఎమ్మెల్యే వేముల వీరేశం

ఎల్ఓసీ పత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

కేతేపల్లి, సెప్టెంబర్ 21 : సీఎం సహాయనిధితో పేదలకు మేలు కలుగుతుందని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన గోగుల రాములమ్మ అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నది. ఆమెకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన రూ.5 లక్షల ఎల్ఓసీ పత్రాన్ని శనివారం నకిరేకల్‌లోని తన క్యాంపు కార్యాలయంలో రాములమ్మ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే అందించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు కె.శ్రీనివాస్‌యాదవ్, నాయకులు ఉన్నారు.

వినాయక విగ్రహం పూజలు

నకిరేకల్, సెప్టెంబర్ 21 : నకిరేకల్ పట్టణంలోని 8వ వార్డులో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద శనివారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డుకు చెందిన అంతటి భిక్షమయ్య మృతి చెందగా ఎమ్మెల్యే మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10వేల ఆర్థిక సాయం అందించారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ లింగాల వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు చౌగోని శ్రీనివాస్, లక్ష్మణ్, కందాల భిక్షంరెడ్డి, యాసారపు వెంకన్న, వెంకన్న ఉన్నారు.

సంక్షేమ వసతి గృహాల పనితీరు మెరుగుపడాలి

- ఎమ్మెల్యే బాలూనాయక్